మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :162 ఎడిటర్: గౌడిశాల సోమయ్య శుక్రవారం 08-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## ప్రధాని మోదీని కలిసిన మై హెూమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వర్ రావు, రాముారావు

**నమస్తే హైదరాబాద్ :** మై హెూమ్ గ్రూప్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు, కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ జూపల్లి రాముారావు గురువారం (నవంబర్ 7న) ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జూపల్లి రామేశ్వర్ రావు, రాముారావు.. ప్రధాని మోదీని ఘనంగా సత్కరించారు. శాలువాతో ఆయన్ను సత్కరించి.. ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి విగ్రహ జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. జూపల్లి రామేశ్వర్ రావు, రాముారావుతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రధాని మోదీ తన లోతైన ఆధ్యాత్మిక విలువలు, పరోపకారానికి పెట్టింది పేరు.. ఈ నాయకత్వ లక్షణాలతో ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.. ప్రజా సేవ పట్ల అంకితభావం, సమానత్వం పై మోదీ దృక్పథం భారతదేశం పట్ల దూర దృష్టిని రూపొందించింది.. ఇలా ఆధ్యాత్మికంగా.. అటు రాజకీయంగా ప్రధాని మోదీ.. మొదటి స్థానంలో నిలవడంతోపాటు.. ప్రపంచంలో బలమైన నేతగా ఎదిగారు. ఇవే గుణాలు.. ఆధ్యాత్మిక విలువలు, సమానత్వంపై దృక్పథం సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ 2022లో హైదరాబాద్‌లో 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ'ని ప్రధాని మోదీ



ప్రారంభించారు. 11వ శతాబ్దపు తత్వవేత్త, గురువు, సంఘ సంస్కర్త శ్రీ రామానుజాచార్య గౌరవార్థం స్వామి చిన జీయర్ ఈ విగ్రహాన్ని రూపొందించారు. ప్రధాని మోదీ విలువలు, ఆలోచనలు.. ఆచరణలు భారతదేశ అభ్యున్నతి కోసం ఉంటాయి.. అందరికీ మార్గనిర్దేశం చేస్తాయి.. ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఒక చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగిస్తూ.. "మానవ-కేంద్రీకృత విధానానికి" అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మోదీ అన్నారు. ఇదే ఆయనలోని మంచి గుణానికి నిదర్శనం..

## అలా చేస్తే సహించేది లేదు..




**నమస్తే హైదరాబాద్ :** ఈ నేపథ్యంలో మూసీ ప్రక్షాళన చేయాల్సిందేనని.. నల్గొండ రైతులకు శుద్ధి నీళ్ళు ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అందుకు బీజేపీ కార్యకర్తలు కరసేవ చేసేందుకు సైతం సిద్ధమని ప్రకటించారు. అయితే హైదరాబాదులో ఏ ఒక్క ఇల్లు కూలగొట్టిన సహించేది లేదని.. ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. మూసీ శుద్ధి చేసేందుకు రేవంత్ సర్కారుకు కిషన్ రెడ్డి పలు సూచనలు చేశారు. మొదట ప్రస్తుత మూసీకి రీటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని చెప్పారు. తర్వాత సిటీలోని డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి శుద్ధినీరు మాత్రమే మూసీలోకి వదిలేలా చేయాలని సూచనలు చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఇళ్ళ కూల్చివేతకు వ్యతిరేకంగా మూసీ నిద్ర చేస్తామంటూ ఆయన సంచలన ప్రకటన చేశారు. ఒక రోజంతా మూసీ పరివాహక బాధితుల ఇంట్లో అక్కడే ఉంటూ.. అక్కడే తింటాం అక్కడే పడుకుంటామంటూ ఆయన చెప్పారు. కృష్ణ గోదావరి నీళ్లను తీసుకొచ్చి మూసీలో కలిపిన అభ్యంతరం లేదని కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే మాత్రం చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఇళ్లను కూలగొట్టకుండా మురికి మూసీ శుద్ధి చేసే ప్రయత్నాలు చేయాలంటూ ప్రభుత్వానికి సూచించారు. తాజాగా ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కూడా కిషన్ రెడ్డి మాట్లాడారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని.. 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. తన డీఎన్ఏపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన స్పందించారు. తెలంగాణ ప్రజలకు తన డీఎన్ఏ ఏంటో తెలుసు అని.. ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదంటూ ఘాటుగా రిప్లై ఇచ్చారు. ఇక రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తామని పార్టీ గెలిపే లక్ష్యంగా అభ్యర్థుల ఎన్నిక ఉండబోతుందంటూ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎల్లుండి బీజేపీ బృందాలు సందర్శిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండిటిని ఖతం చేసి తెలంగాణలో త్వరలోనే బీజేపీ పాగ వేయబోతున్నట్టు చెప్పుకొచ్చారు.

## డొనాల్డ్ ట్రంప్ నాకు మంచి స్నేహితుడే..



**నమస్తే హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడిగా మరోసారి గెలిచి డొనాల్డ్ ట్రంప్ చరిత్ర లిఖించారు.. రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టనున్నారు. హెూరాహెూరీగా జరిగిన అధ్యక్షుడి ఎన్నికల పోరులో కమలా హారిస్‌పై ట్రంప్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లు సాధించగా.. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కు 226 ఎలక్టోరల్ ఓట్లు సొంతంచేసుకున్నారు. అటు సెనెట్, పాపులర్ ఓట్లలోనూ ట్రంప్‌దే పైచేయి కనిపించింది.. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా.. జేడీ వాన్స్ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. అయితే.. డొనాల్డ్ ట్రంప్ రెండో సారి అధ్యక్షుడిగా గెలిచి రికార్డు సాధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరొకసారి విజయం సాధించిన డోనాల్డ్ ట్రంప్ కు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరు కూడా ట్రంప్ గెలుస్తారని ఊహించలేదని.. పేర్కొన్నారు. 92% మంది కమలహారిస్ ను సపోర్ట్ చేశారని.. కానీ ఓడిపోయారని.. ట్రంప్ మాత్రం రికార్డు స్థాయిలో విజయం సాధించారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా కమల హరీస్ కు సపోర్ట్ చేశారని.. కానీ ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ ట్రంప్ కు సపోర్ట్ చేస్తున్నాని చెప్తున్నారు%%% అది కరెక్ట్ కాదంటూ పేర్కొన్నారు.

## జైల్లో వేస్తే వేసుకో..



**నమస్తే హైదరాబాద్ :** మాజీ మంత్రి కేటీఆర్ తనపై ఫార్ములా ఈ రేసింగ్ విషయంలో ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన ప్రెస్‌మీట్ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైలులో వేస్తే వేసుకో.. తనకేం ఫరక్ పడదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. మూడు నెలలు కసరత్తులు చేసి టిమ్‌గా తయారై పాదయాత్ర చేస్తానన్నారు. ఫార్ములా ఈ రేసింగ్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్.. ఈ ఆరోపణల నేపథ్యంలో రాజ్ భవన్లో కేటీఆర్ అరెస్టు కోసం అనుమతి తీసుకుంటున్నారంటూ ప్రచారం జరుగుతుంది. ఫార్ములా ఈ రేసింగ్ కోసం కేటీఆర్ హెచ్ఎండీఏ నిధులను 55 కోట్లు దారి మళ్లించారని ఆరోపణలు ప్రభుత్వం చేస్తుంది. దీనిపై నిజాలు తేల్చి దోషులను శిక్షిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు.. సీఎం రేవంత్ రెడ్డి కూడా పదేపదే ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. దీంతో ఈరోజు అసలు ఫార్ములా ఈ రేసింగ్లో ఏం జరిగిందో తనే చెప్తానంటూ మీడియా ముందుకు వచ్చారు కేటీఆర్.. 55 కోట్లు ఫార్ములా వన్ రేసింగ్ కోసం ఆ కంపెనీకి ఇవ్వమని చెప్పింది తనే అని.. అప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా తనకున్న అధికారులతో ఇచ్చానని అంగీకరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసం ఆ డబ్బుల్ని చెల్లించినట్లు స్పష్టం చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేసింగ్ రద్దు చేయడంతో ప్రభుత్వానికి భారీగా నష్టం చేకూరిందన్నారు. కేసులు పెడితే ఇప్పుడున్న ప్రభుత్వంపై పెట్టాలని, తనపై ఏం కేసులు పెడతారంటూ ప్రశ్నించారు. అంతేకాదు కేసులకు భయపడేది లేదని, జైలుకు పంపిస్తాను అంటే పంపించుకోండి అంటూ సవాల్ విసిరారు. జైలుకు పంపిస్తే రోజు యోగా చేసి మరింత ఫిట్‌గా తయారవుతానంటూ సెటైర్లు వేశారు. జైల్లో ఫిట్నెస్ పెంచుకొని బయటకు వచ్చి పాదయాత్ర మొదలు పెడతానని ప్రకటించారు.

## దూకుడును మరింత పెంచేందుకు గులాబీ బాస్ కసరత్తు..

**నమస్తే హైదరాబాద్ :** పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కనీసం కొత్త కమిటీల్లో అయినా పార్టీ పదవుల్లో అవకాశం కల్పించాలని నేతలు గులాబీ బాసును కోరుతున్నారు. అసలు రాష్ట్ర స్థాయి కమిటీపైనే ఇప్పటివరకు స్పష్టత లేదు. జిల్లా ఇంఛార్జ్‌లుగా కొందరు నాయకులు తమకు తామే ప్రకటించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. దీంతో పార్టీని పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. యువతకు కొత్తవారికి పదవులు ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఇప్పటికీ 10 మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఆ నియోజకవర్గాల్లో పార్టీ ఇంఛార్జ్‌లను ఇంకా నియమించలేదు. స్టేషన్ ఘన్‌పూర్‌లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్ని తానై చేసుకుంటున్నాడు. రాజేందర్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి పార్టీ మొత్తాన్ని సమన్వయం చేస్తున్నాడు. కానీ వీరిని అధికారికంగా నియోజకవర్గ ఇంఛార్జ్ అంటూ ఇప్పటివరకే ప్రకటించలేదు. వీటితోపాటు భద్రాచలం, బాన్సువాడ, చేవెళ్ల, జగిత్యాల, గద్వాల, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో కూడా ఇంఛార్జ్‌లను నియమించాల్సి ఉంది. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా తీసుకెళ్లే సమర్థవంతమైన నేతలను ఈ నియోజకవర్గాల్లో రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తుంది. పార్టీలో ఒకవైపు కేటీఆర్ మరోవైపు హరీష్ రావు కార్యకర్తలను కోఆర్డినేట్



చేస్తూ.. ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారు. వీరికి తోడు యువ రక్తంతో నిండిన రాష్ట్ర కమిటీని, జిల్లాల్లో అందరినీ సమన్వయం చేసుకోగలిగే సీనియర్లని నియమించి పార్టీకి కొత్త జోష్ నింపనున్నారు. అనుబంధ సంఘాలకు కొత్త కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా పోరాటాల్లో మరింత స్పీడ్ పెంచాలని కేసీఆర్ వ్యూహం రచిస్తున్నట్లు జోరుగా చర్చ నడుస్తుంది. కొత్త ఏడాదిలోపు కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తుంది.

# కెసిఆర్ దగ్గర ఆశీర్వాదం తీసుకున్న ఎర్ర అశోక్ నంద




నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 7) ంండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్వి యూత్ నాయకులు ఎర్ర అశోక్ నంద తన పుట్టినరోజు సందర్భంగా గురువారం నాడు గజ్వేల్ లోని ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ దగ్గర ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు వేల్పుల వెంకన్న,షేక్ సమీర్ ఖాన్, నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎ ఎల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 07: ఈ నెల 9 న సూర్యాపేట జిల్లా కేంద్రము లో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ ఎ ఎల్ జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చేయాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం తుంగతుర్తి లో ఐఏఎల్ జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయవాదుల కోసం ఈ మహాసభల్లో కొత్త చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఐ ఎ ఎల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తోగటి మురళి మాట్లాడుతూ మహాసభల్లో న్యాయవాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో జిల్లాలో ఉన్న న్యాయవాదులు ఎదుర్కొన్న సమస్యల పరిష్కార వేదికగా ఉపయోగపడతదని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ జనరల్ సెక్రెటరీ పర్వీన్ ఐ ఎ ఎల్ నాయకులు న్యాయవాదులు గుగులోతు రాజారాం ,బానోత్ ప్రతాప్, వంగాల నాగరాజు, వజీర్, ఓర్సు రాజు, భానోత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జంట నగరాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం..

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పీర్జాదిగూడ ,బోడుప్పల్ జంట నగర కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాటీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు పాల్గొంటున్నారు.

కావున మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు,నాయకులు ప్రజా ప్రతినిధులు, పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, డివిజన్ ఇన్చార్జిలు, మహిళా విభాగం నేతలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమం పట్టించుకోవాలి

- ఎన్.యూ.జే. జాతీయ ఉపాధ్యక్షుడుపురుషోత్తం నారగొని
- ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ. జిల్లా కమిటీ ఎన్నికలో చల్లగురుగుల రాజు అధ్యక్షుడిగా, సంగ రంజిత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక
- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కమిటీల పేరిట కాలయాపన చేయరాదు
- ప్రభుత్వం ఒక్కజర్నలిస్టు యూనియన్ నమ్ముకుంటే గత ప్రభుత్వం లాగా నట్టేట మునుగుతారు
- స్థానిక పత్రికల ఎంప్యానెల్ మెంట్ వెంటనే చేపట్టాలి
- పాత్రికేయుల సంక్షేమం ప్రభుత్వ పర్యవేక్షణలో జరగాలి



ములుగు, నవంబర్,7 (నమస్తే హైదరాబాద్): గత రెండు దశబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం సంకట స్థితిలో ఉన్నప్పటికి తరుణంలో కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కమిటీల పేరుతో కాలయాపన చేయడం వల్ల జర్నలిస్టుల సమస్యలు పెరుగుతున్నాయని అందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమ,లు చెయ్యాలని ఎన్.యూ.జే. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగొని అన్నారు. జర్నలిస్ట్ ఉద్యమ నిర్మాణంలో భాగంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఈరోజు ములుగులో జరిగింది. ఈ సందర్భంగా పురుషోత్తం నారగొని మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల జర్నలిస్టులు ఎన్నో ఆర్థిక మరియు సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం చురుకుగా ముందుకు రావాలని పురుషోత్తం నారగొని సూచించారు.

"ప్రభుత్వం ఒక్క జర్నలిస్టు యూనియన్‌ను మాత్రమే నమ్ముకుంటే, గత ప్రభుత్వం లాగా నట్టేట మునుగుతుందని అన్నారు. ప్రభుత్వ కమిటీలలో అన్ని రిజిష్టర్డు యూనియన్లకు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎంప్యానెల్ మెంట్ వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ. కమిటీ: ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ. జిల్లా కమిటీ ఎన్నికలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ తోకల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలో చల్లగురుగుల రాజు అధ్యక్షుడిగా, సంగ రంజిత్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గౌరవాధ్యక్షులుగా శ్రీ పి నగేష్, ఉపాధ్యక్షులుగా ఏ నరేష్, ఎన్ హరినాథం గౌడ్, కే మహేందర్, ఎస్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా పి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి రాజు, ఎండి హజీజ్, జగన్ కే రాజు, కోశాధికారి పి. స్వామి, ఈసీ మెంబర్లుగాఆర్ కుమారస్వామి, కే అనిల్ కుమార్, కే రవి, ఎస్ సామరాజు, ఏ కోటి ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన కమిటీ త్వరలోనే జర్నలిస్టుల సంక్షేమం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలులోకి తీసుకురావాలని అనిల్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం మూడో మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్ ): ధర్మసాగర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా మూడో మహాసభ వాల్ పోస్టర్లు ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల లో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ ఉపాధి హామీ పథకానికి అత్యధిక నిధులు కేటాయిస్తామని గ్రామీణ కూలీలకు అండగా నిలుస్తారని చెప్పి గ్రామీణ ఉపాధి పథకానికి అరా కోర నిధులు కేటాయిస్తూ పేద ప్రజల పుట్టను కొడుతున్నాడని కర్ర లక్ష్మణ్ ఆవేద భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే గ్రామీణ కూలీల చేత వ్యవసాయ కార్మికుల చేత ఉద్యమాలు చేస్తామని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఉండాలని లేనిపక్షంలో వేసవి సంఘం ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలని సూచించారు గ్రామీణ ఉపాధి పథకంలో ఉదయం పూట సాయంత్రం పూట ఫోటోలు తీయడం వలన ఉపాధి కూలీలకు ఇబ్బంది అవుతుందని ఉదయం పూటనే ఫోటో తీసి దాన్ని పరిగణలోకి తీసుకోవాలని వారు సూచించారు రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఉపాధి హామీకి అత్యధిక నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వైయస్సార్ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల సిపిఐ కార్యదర్శి కొట్టే వెంకటేష్ సహాయ కార్యదర్శి గోకల రాజయ్య పసునూరి సునీల్ గడ్డం ప్రతాప్ ఎండి పాషా లావణ్య వెంకట్ విజయ రమాదేవి మాధవి భూషణం తదితరులు పాల్గొన్నారు

# పోచారం మున్సిపల్ లో 30 లక్షల ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు

పోచారం 7 నవంబర్ (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, రేవంతన్న సైన్యం టీం సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సారధ్యంలో అన్నోజిగూడ, ఎన్.టి.పి.సి. రోడ్డులో 30 లక్షల ప్రత్యేక నిధులతోటి బిట్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన, మేడ్చల్ నియోజకవర్గం టిపిసిసి అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్.

ఈ సందర్భంగ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో, సుస్థిర పాలన కొనసాగుతుందని. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మేడ్చల్ నియోజకవర్గానికి 10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరులో భాగంగా, ఈ బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా, ఏ ఒక్క అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా, నిధులు మంజూరు చేయలేదని. ఏమున్న పంచాయతీ, మున్సిపల్ నిధులతోనే అభివృద్ధి చేసుకున్నారు ప్రజాప్రతినిధులు. నిధులు మంజూరు



చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్, పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, పోచారం మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, ఘట్కేసర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే రాజేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఘనపురం మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, కట్టా ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్, పల్లపు రమేష్, గణేష్ యాదవ్, మెట్టు నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి సుధాకర్ నాయక్, కిషన్ నాయక్, మధుకర్ రెడ్డి, నాగరాజ్, కృష్ణ నాయక్, పద్మ, లక్ష్మి, పావని, శశికళ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 67 మంది బాధితులకు చెక్కులను అందజేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాన్ని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గురువారం వివేకానంద నగర్ లోని తన నివాసంలో 67 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని గాంధీ అన్నారు. ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతున్నదన్నారు.ఇందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్నో వందలాది కుటుంబాలను తాము ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సహాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతిపత్రాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలోనాయకులు సంజీవ రెడ్డి ,అక్తర్, శ్రీనివాస్ ,పోతుల రాజేందర్ ,కాశినాథ్ యాదవ్ , ఎండీ ఇబ్రహీం, అష్రాఫ్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పంతులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్లలో ఘనంగా చట్ పూజలు...



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ )ఉత్తర భారతీయ రాష్ట్రాలకు చెందిన ప్రజలు గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు వద్ద చట్ పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని , బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ అని తెలిపారు.భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని నమ్ముతారు.పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మంత్రి ప్రగఢ సత్యనారాయణ,విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, పింటు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన బండి రమేష్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): ముఖ్యమంత్రి సహాయనిది కూకట్పల్లి నియోజకవర్గం లోని ముసాపేట్ కు చెందిన యం నూకరాజు అనారోగ్య కారణాలవల్ల కె పి హెచ్ బి లోని ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది అనంతరం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సంప్రదించగ, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 18500/- పద్దెనిమిది వేయిల అయిదువందల రూపాయలు మంజూరు అయినవి, మరియు పి ఇందు 24500/- ఇరువైనాలుగు వేయిల అయిదు వందల రూపాయలు మంజూరు అయినవి. ఆ చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య , ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, అస్లాం, అరుణ్, అశోక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, బండి రమేష్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):అసెంబ్లీ ఎన్నికల్లో ఓల్డ్ బోయిన్ పల్లి నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషి వల్ల నియోజకవర్గంలోనే అత్యంత మెజారిటీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో వచ్చిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యకర్తలు తమ డివిజన్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. డివిజన్లోని బోయిన్ చెరువు అభివృద్ధి పనులు రోడ్లు డ్రైనేజీ పనులు మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి సమస్యలను రాకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో నియోజకవర్గం పైన ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకోవడం దారుణమని అదేవిధంగా అధికారులు పనులు చేయకుండా నిర్లక్ష్య వైఖరికి పాల్పడుతున్నారన్నారు. డివిజన్లో వీధిలైట్ల కోసం అధికారులను సంప్రదించగా రెండు నెలల సమయం పడుతుందని చెప్పడం విడ్డూరమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రజలు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వంలో 6 గ్యారంటీలను గాలికి వదిలేసి గారడి చేయడం తప్ప అభివృద్ధి దృష్టిసారించలేదని ప్రభుత్వ ఏర్పడి సంవత్సరకాలం దగ్గరవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

ఈ సమావేశములో ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, బాలరాజ్, ఎజాజ్, జంగయ్య, ఉదయ్ యాదవ్, అవినాష్, లలిత, అనురాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చదువుల తల్లికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 07: మండల పరిధిలోని వెంపటి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన శిగ గౌతమి ఇటీవల వెల్లడిరచిన నీట్ ఫలితాల్లో ఎంబీబీస్ సాధించగా కాలేజీలో చేరడానికి ఫీజు కట్టలేక కూలి పనికి వెళుతున్న ఆ బిడ్డ వ్యధను తెలుసుకున్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆ విద్యార్థినికి హైదరాబాదులోని తన నివాసంలో రూ. 50 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టపడి చదువుకొని పెంచిన నానమ్మ తాతయ్యలకు మంచిపేరు తీసుకురావాలని, డాక్టర్గా ప్రజలకు సేవ చేయాలని విద్యార్థినికి సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ బోయిన హరీష్ యాదవ్, జెక్కి సతీష్, విద్యార్థిని బాబాయి శిగ మధు తదితరులు పాల్గొన్నారు.

# పస్తాలలో పలు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం





నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 7) మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారంగా కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ లు కలిసి బొంగు నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 3 వేలు, రెంటల ఏషోబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 3 వేలు,బొజ్జ రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 5 వేలు రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీను గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఎస్సై నరసింహ



ఘట్కేసర్ 7 నవంబర్ (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఔషపూర్ హైవే రోడ్లో 50 కేజిల పి డి ఎస్ రైస్ (రేషన్ బియ్యం)ను తరలిస్తుండగా, ఎస్.ఐ. నరసింహ పట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే నిందితుడు బుఖ్య నరసింహ (37) తండ్రి బిఖ్యా, జయ తండా, మల్కాపురంకు చెందిన అతనిని ప్రశ్నించగా, ఘట్కేసర్ గ్రామంలో రేషన్ బియ్యంను 10 రూపాయల నుంచి 15 రూపాయలుకు కొని, వెంకటేష్ మరియు సుదర్శన్ రెడ్డి కోళ్ల ఫారం యజమానులకు, అమ్ముతున్నానని తెలియజేశాడు. అతనిని పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శించిన డి ఆర్ డి ఏ డిపిఎం రత్తయ్య



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 07: తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు సెంటర్ ను డిఆర్డిఏ డిపిఎం రత్తయ్య సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు నీడ మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని అలాగే సీరియల్ ప్రకారం కాంటా వేయాలని దాన్యం దిగుమతి కాగానే బిల్లు ఎంటర్ చేసి డి ఎం ఆఫీసులో సమర్పించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు ,సిసి యాదగిరి, వివోఏ శైలజ, కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఈ గింజలు రోజుకు గుప్పెడు తింటే చాలు.



గుమ్మడి గింజలు.. వీటిని క్రమం తప్పకుండా మనం తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా మన బాడీకి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్ని రెగ్యులర్‌గా తింటే భయంకరమైన ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..గుండె సమస్యల నుంచి తప్పించుకునేందుకు గుమ్మడిగింజల్లోని మెగ్నీషియం హెల్ప్ చేస్తుంది. నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి గుమ్మడిగింజలు చక్కని వరం. ఎందుకంటే, ఈ గింజల్లో ట్రిప్టోఫాన్, అమైనో యాసిడ్స్ మంచి నిద్రని అందిస్తాయి. వీటితో పాటు ఇందులోని కాపర్, జింక్, సెలీనియం నిద్ర నాణ్యతను పెంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల హాయిగా నిద్రపడుతుంది. ఈ గుమ్మడి గింజల్లో పుష్కలంగా మెగ్నీషియం ఉంటుంది. వీటిని తినడం వల్ల బాడీలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతోపాటు హైబీపి కూడా తగ్గుతుంది. ఈ రెండు సమస్యలున్నవారికి గుమ్మడిగింజలు హెల్దీ స్నాక్ అని చెప్పొచ్చు. వీటిని తినడం వల్ల ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు.బరువు తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుందని అందరికీ తెలిసిందే. దీనికోసం కూరగాయలు, ఆకుకూరలు తింటారు. అయితే, వాటిని తినలేని వారు ఈ చిన్ని గింజల్ని తీసుకోవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, కడుపు నిండుగా ఉండి త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజలు రెగ్యులర్‌గా తింటే స్ట్రోక్, గుండె సమస్యలతో మరణాల ప్రమాదం తగ్గుతుంది. గుమ్మడిగింజల్లో పీచు, పిండి పదార్థాలు బాడీలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తాయి. దీంతో పాటు రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి. దీనికోసం రెగ్యులర్‌గా గుమ్మడి గింజల్ని తీసుకోవడం మంచిదని గుర్తుపెట్టుకోండి. గుమ్మడిగింజల్లో సహజంగానే జింక్, ఫాస్ఫరస్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఎముకల్ని బలంగా చేస్తాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల సంబంధిత సమస్యల్ని దూరం చేసుకోవడానికి గుమ్మడిగింజలు తీసుకోవడం మంచిది.

## సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### కాంగ్రెస్ పార్టీ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య యాదవ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 07: తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుల గణన సర్వే లో ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నర్సయ్య అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలోని సబ్బండ వర్గాలకు ఆర్థికంగా సామాజికంగా విద్య, ఉపాధి రంగాల్లో సరైన న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరికి అవగాహన చేస్తూ ప్రభుత్వానికి, సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు.

## సూపర్ లుక్‌తో స్కోడా కైలాక్.. బుకింగ్‌లు షురూ..!



కైలాక్ కారు లుక్ చాలా స్టైలిష్ గా ఉంది. ఆధునిక ఫీచర్లు, నాణ్యమైన ఇంజిన్, ఇతర ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం బుక్కింగ్ లు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ లేదా వచ్చే ఏడాది నుంచి కార్లను డెలివరీలు చేస్తారు. స్కోడా కైలాక్ కారు ఆవిష్కరణతో స్కోడా ఆటో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.. సబ్ ఫోర్ మీటర్ స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్ యూవీ) విభాగంలోకి చేరింది. దీని ధర రూ.7.89 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. హ్యుందాయ్ వెన్యూ, మారుతీ సుజుకీ బ్రెజ్జా, కియా సోనెట్, టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్ యూవీ 3ఎక్స్ వో తదితర వాటికి పోటీకి నిలుస్తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. స్కోడా కైలాక్ కారుపై ఆ కంపెనీ సీఈవో క్లాస్ జెల్మెర్ మాట్లాడుతూ తమ కొత్త బ్రాండ్ కు భారత దేశం ఎంట్రీ పాయింట్ గా మారిందన్నారు. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద కార్ల మార్కెట్ అయిన ఇండియాలో కొత్త కార్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్నారు. వీటిలో దాదాపు 50 ఎస్ యూవీలు ఉంటున్నట్టు తెలిపారు. తమ కారుకు ఇక్కడ మంచి ఆదరణ లభిస్తుందని భావిస్తున్నామన్నారు. స్కోడా కైలాక్ కారులో 1.0 లీటర్ పెట్రోలు ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 113 బీహెచ్ పీ శక్తి, 178 టార్కు ను ఉత్పత్తి అవుతుంది. ఆరు స్పీడ్ మాన్యువల్, ఆరు స్పీడ్ ఆటో మేటిక్ ట్రాన్స్ మిషన్ తో ఇంజిన్ కు జత చేశారు. కేవలం 10.5 సెకన్లలో వంద కిలోమీటర్ల స్పీడ్ అందుకుంటుంది. స్కోడా కొత్త కారులో 8 అంగుళాల డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 10 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, వైర్ లెస్ ఫోన్ చార్జర్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, ఎలక్ట్రికల్ గా సర్దుబాటు చేయగల డ్రైవింగ్ సీట్లు, కాంటన్ సౌండ్ సిస్టమ్, యాంబియంట్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆరు ఎయిర్ బ్యాగులు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, త్రీ పాయింట్ బెల్టులు, ప్రయాణికులందరికీ హెడ్ రెస్టులు తదితర ఫీచర్లు ఉన్నాయి. చెక్ రిపబ్లిక్ కు చెందిన స్కోడా కంపెనీ మన దేశంలో తన కార్ల అమ్మకాలను పెంచుకునేందుకు ప్రణాళిక రూపొందించింది. 2026 నాటికి పది వేల కార్లను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సౌకర్యం, నాణ్యత, బెస్ట్ డిజైన్, భద్రత అనే నాలుగు అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతోంది.

## కర్ణాటకలో తారాస్థాయికి వక్ఫ్ పంచాయితీ..



కర్ణాటకలోని హుబ్బళ్లి, విజయపురాలో రైతుల సాగు భూములు వక్ఫ్ ఆస్తులుగా పరిగణిస్తూ నోటీసులు జారీ చేయడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులను ఉపసంహరించుకున్నప్పటికీ.. బీజేపీ మాత్రం ఆగ్రహం వ్యక్తంచేస్తోంది.. తరతరాలుగా రైతులు సాగుచేసుకుంటున్న భూములపై ??వక్ఫ్ బోర్డు నోటీసులు పంపడం పట్ల కర్ణాటక బీజేపీ వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి ఫిర్యాదు చేసింది.. దీంతో వక్ఫ్ జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్‌పర్సన్ జగదాంబికా పాల్.. గురువారం కర్ణాటకలో పర్యటించడంతో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.. వాస్తవానికి.. మొదట బోర్డు భూములను వక్ఫ్ ఆస్తిగా ప్రకటించింది.. దీంతో రైతుల నుంచి నిరసనలు వ్యక్తమవ్వడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నోటీసులను ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది.. ఈ క్రమంలో.. వక్ఫ్ నోటీసులు.. రైతుల భూవివాదాలను ప్రత్యక్షంగా చర్చించేందుకు విజయపురాకు రావాలని ఎంపీ తేజస్వీ సూర్య జేపీసీ చైర్మన్ ను ఆహ్వానించడంతో.. దీనిపై సత్యాన్వేషణకు జేపీసీ అధ్యక్షుడు జగదాంబిక పాల్ కర్ణాటకలోరీ ఎంట్రీ ఇచ్చారు. హుబ్బళ్లి, విజయపురాల్లో పర్యటించిన.. వక్ఫ్ జాయింట్ హౌస్ కమిటీ చైర్మన్ జగదాంబిక పాల్.. రైతుల నుంచి ఫిర్యాదులు సేకరించారు.

## ఈ బాహుబలి ప్లేయర్ ఎవరో తెల్సా



షార్జా వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి వన్డేలో అఫ్గానిస్థాన్ ఘన విజయం సాధించింది. యువ స్పిన్నర్ అల్లా గజన్ఫర్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్‌కు శుభారంభం దక్కలేదు. ఆఫ్ఘన్ తొలి ముగ్గురు బ్యాటర్లు కేవలం 35 పరుగులకే పెవిలియన్ చేరారు. కెప్టెన్ షాహిదీ 92 బంతుల్లో 52 పరుగులు చేశాడు. మహ్మద్ నబీ 79 బంతుల్లో మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్ల సాయంతో 84 పరుగులు చేశాడు. వీరిద్దరి అద్భుత ఇన్నింగ్స్‌లతో అఫ్గానిస్థాన్ 49.4 ఓవర్లలో 235 పరుగుల గౌరవప్రదమైన స్కోర్‌కు ఆలౌటైంది.ఇక 236 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాకు శుభారంభం లభించింది. ఓపెనర్ తన్జిద్ హసన్(3) ఆరంభంలోనే ఔటైనప్పటికీ.. సౌమ్య సర్కార్(33), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో(47) టాప్ స్కోరర్లుగా నిలిచారు. బంగ్లా నిర్ణీత 25 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. ఈ దశలో మ్యాచ్‌ను ఒంటిచేత్తో మలుపు తిప్పాడు అల్లా గజన్ఫర్.ఇక 236 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాకు శుభారంభం లభించింది. ఓపెనర్ తన్జిద్ హసన్(3) ఆరంభంలోనే ఔటైనప్పటికీ.. సౌమ్య సర్కార్(33), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో(47) టాప్ స్కోరర్లుగా నిలిచారు. బంగ్లా నిర్ణీత 25 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. ఈ దశలో మ్యాచ్‌ను ఒంటిచేత్తో మలుపు తిప్పాడు అల్లా గజన్ఫర్.ఈ యువ స్పిన్నర్ వరుస వికెట్లు పడగొట్టి బంగ్లాదేశ్ బ్యాటింగ్ వెన్నెముకను విరగ్గొట్టాడు. దీంతో బంగ్లాదేశ్ తన చివరి 8 వికెట్లు కేవలం 23 పరుగులకే కోల్పోయింది. దీంతో 143 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్ 92 పరుగుల తేడాతో విజయం సాధించింది. అల్లా గజన్ఫర్ 6.3 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 26 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన వన్డేల్లో ఇదే అత్యుత్తమ గణాంకాలు. ఇంతకుముందు ఈ రికార్డు షకీబ్ అల్ హసన్ పేరిట ఉండేది. 2019లో అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షకీబ్ 29 పరుగులిచ్చి 5 పరుగులు చేశాడు.అల్లా గజన్ఫర్ కేవలం 26 పరుగులిచ్చి 6 వికెట్లు తీసి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. వన్డేల్లో అఫ్గానిస్థాన్ తరపున రెండో అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు. 2017లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఖాన్ 18 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. 18 ఏళ్ల వయసులో వన్డేల్లో ఐదు వికెట్లు తీసిన నాలుగో పిన్న వయస్కుడైన బౌలర్‌గా నిలిచాడు. షార్జా పిచ్‌పై ఒకే మ్యాచ్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. శ్రీలంక బౌలర్ ముత్తయ్య మురళీధరన్(7/30) అగ్రస్థానంలో నిలవగా, అల్లా గజంఫర్(26 పరుగులిచ్చి 6 వికెట్లు) రెండో స్థానంలో నిలిచాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..